రాగం :  తాళం :  గానం :

రచన : ఎమ్. సి. వి. శశిధర్  సంగీతం : కె. రామాచారి

# 27. తెల్లారింది

ప॥ తెల్లారింది చిన్నారి తమ్ముడు లేరా

వళ్ళేవంచి కసరత్తు బాగా చెయ్ రా

స్నానమాడి పాలు తాగి

బడికి పోవాలి పాఠాలు చక్కంగ చదవాలి ॥ తెల్లారింది ॥

చ॥1 గురువే దైవము,

సిరులన్ని మించు జ్ఞానాన్ని పంచే నడిచే దైవము

గురువై దైవము,

పాఠాలన్నీ పోటీగ నేర్చి ఏటా ఎదిగిపో

ఆటల్లోను మేటిగా నిల్చి పేరే తెచ్చుకో

కలసి ఆడాలి పాడాలి ఐక్యంగా ఉండాలి ॥ తెల్లారింది ॥

చ॥2 లక్ష్యం తెలుసుకో

క్రమశిక్షణ నీకు కావాలి తోడు సత్యం తెలుసుకో

గమ్యం చేరుకో

అమ్మానాన్న కలలన్ని పండేరోజే పండగ

భారతమాత ఆశీస్సులన్నీ తోడై ఉండగా

వెలిగిపోవాలి జగమంత మువ్వన్నెలే నిండు ॥ తెల్లారింది ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA బాలగాంధర్వ Since 1999